# సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే


అచ్చంపేటలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గువ్వల బాలరాజు

- జయంతి వేడుకల్లో వక్తలు
- ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 11: కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి కోట్లాదిమంది హక్కులను కాపాడిన సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని వక్తలు కొనియాడారు. గురువా రం జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను పట్టణంతోపాటు మున్సిపల్‌పరిధిలోని గ్రామాలు, పంచాయతీల్లో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో, ఎస్సీ కాంప్లెక్స్‌లో బీసీ ఉద్యోగ సంఘం, సీఐటీయూ, అంబేద్కర్ ఐడియాలజీ మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, వెంకటశెట్టి, ఐడియాలజీ మిషన్ నాయకులు మద్దిలేటి, చంద్రయ్య, మల్లికార్జున్, కేవీపీఎస్ నాయకులు కాశన్న, ఉపాధ్యాయ సంఘం నాయకులు వెంకటేశ్వర్‌రావు, రాజుగౌడ్, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యుడు, జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, చంద్రమోహన్ జయంతి నిర్వహించారు. నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేధిక ఆధ్వర్యంలో మద్దిలేటి స్వగృహంలో నివాళులర్పించారు.

**పూలే అడుగుజాడల్లో నడవాలి**

కల్వకుర్తి/ కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 11 : మహాత్మాజ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడుద్దామని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. బీసీ సబ్‌ప్లాన్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని జయంతిని నిర్వహించారు. కార్యక్రమానికిఎమ్మెల్యే కశిరెడ్డి, మున్సిపల్‌చైర్మన్ ఎడ్మసత్యం, జెడ్పీవైస్‌చైర్మన్ బాలాజీసింగ్‌తో పాటు ప్రజాసంఘాల నేతలు హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

**వెల్దండ మండలంలో ..**

వెల్దండ, ఏప్రిల్ 11 : పూలే బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవం, అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడని వెల్దండ సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మల్లేశ్ అన్నారు. మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు.

**బిజినేపల్లి మండలంలో..**

బిజినేపల్లి, ఏప్రిల్ 11: మండలంలోని మంగనూరులో గురువారం జ్యోతిరావు పూలే జయంతిని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో కృష్ణయ్య, శివ పాల్గొన్నారు.

**బడుగుల ఆశా జ్యోతి**

కొల్లాపూర్ రూరల్, ఏప్రిల్ 11: పట్టణంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణమూర్తి, మాజీ జెడ్పీటీసీ కాటం జంబులయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరేంద్రారెడ్డి, నాయకులు ఊరి హరికృష్ణ, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

**తాడూరు మండలంలో..**

తాడూరు, ఏప్రిల్ 11 : మండలంలోని అంతారంలో పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు భరత్, నాయకులు లక్ష్మణ్ పాల్గొన్నారు.

**ఆదర్శప్రాయుడు..**

తిమ్మాజిపేట, ఏప్రిల్ 11 : మండలంలో పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్, కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేణుగోపాల్‌గౌడ్ పాల్గొన్నారు.

**ఆశయాలు కొనసాగిద్దాం : గువ్వల**

అచ్చంపేటరూరల్, ఏప్రిల్ 11: మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. పట్టణంలోని టీచర్స్ కాలనీలోని ఆయన నివాసంలో గురువారం పూలే చిత్రపటానికి పూలవేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ ఎడ్లనర్సింహగౌడ్, జెడ్పీటీసీ రాంబాబునాయక్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**పెంట్లవెల్లి మండలంలో..**

పెంట్లవెల్లి, ఏప్రిల్ 11 : మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ , నాయకులు గోవింద్, తిమ్మస్వామి, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రం టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో..

కల్వకుర్తిలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్


కొల్లాపూర్‌లోజ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పెంట్లవెల్లిలో నివాళులర్పిస్తున్న సీఐటీయూ నాయకులు


కొల్లాపూర్‌లో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి జూపల్లి

అచ్చంపేటలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల

# భక్తిశ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్

- ఈద్గాల వద్ద ముస్లింల ప్రార్థనలు
- శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 11: ముస్లింలు గురువారం ఈద్-ఉల్-ఫితర్‌ను భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డులోని ఈద్గావద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం జామియా నిజామియాకు చెందిన అలీం, జామియా మస్జిద్ ఖాతీబ్ హఫీజ్ షాకీర్ సిద్దిఖీ, హఫీజ్ మహబూబ్ అలీ రంజాన్ ప్రాముఖ్యతను వివరించారు.

**శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే**

నాగర్‌కర్నూల్ ఈద్గా వద్ద ముస్లింలను కలిసి ఎమ్మెల్యే డాక్టర్ కుచకుళ్ల రాజేశ్‌రెడ్డి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆలాగే బీఆర్ఎస్ నాయకుడు నాగంశశిధర్‌రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జైనులొద్దీన్, అబ్దుల్లాఖాన్ పాల్గొన్నారు.

**ఘనంగా రంజాన్**

కల్వకుర్తి, ఏప్రిల్ 11 : ముస్లిం సోదరులు రంజాన్‌ను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కశిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, జెడ్పీ వైస్‌చైర్మన్ బాలాజీసింగ్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విజయ్‌గౌడ్ పాల్గొన్నారు.

**వెల్దండలో..**

వెల్దండ, ఏప్రిల్ 11 : మండలంలోని రంజాన్‌ను ఘనంగా నిర్వహించారు. లింగారెడిపల్లిలో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ వైస్‌చైర్మన్ బాలాజీసింగ్ పాల్గొన్నారు. కార్యక్రమాల్లో భూపతిరెడ్డి, విండో డైరెక్టర్ వెంకటయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**చారకొండ మండలంలో..**

చారకొండ, ఏప్రిల్ 11 : మండలంలోని రంజాన్‌ను ముస్లిం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ విజేందర్‌గౌడ్, విండోచైర్మన్ గురువయ్యగౌడ్ పాల్గొన్నారు.

**బిజినేపల్లిలో..**

బిజినేపల్లి, ఏప్రిల్ 11: మండలంలోని ఆయా గ్రామాల్లో ముస్లింలు రంజాన్‌ను ఘనంగా జరుపుకొన్నారు. వివిధ పార్టీల నాయకులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

**పెద్దకొత్తపల్లి మండలంలో..**

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 11: మండలంలో రంజాన్‌ను నిర్వహించారు. ఎస్సై స తీశ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ విష్ణు శుభాకాంక్షలు తెలిపారు. వీరిలో శ్రీనివాసులు, ఎంపీటీసీ ఆంజనేయులు పాల్గొన్నారు.

**తాడూరులో..**

తాడూరు, ఏప్రిల్ 11 : ఈద్గాల వద్ద ముస్లింలు రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వివిధ పార్టీల నాయకులు, పాల్గొన్నారు.

**తిమ్మాజిపేటలో..**

తిమ్మాజిపేట, ఏప్రిల్ 11 : మండలంలో రంజాన్ ఘనంగా నిర్వహించారు. ఈద్గాల వద్ద వివిధ పార్టీల నాయకులు ముస్లింలను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

**కొల్లాపూర్‌లో..**

కొల్లాపూర్ రూరల్, ఏప్రిల్ 11: మండలంలోని రంజాన్ జరుపుకొన్నారు. ఖాదర్‌భాషా దర్గా వద్ద ప్రార్థనల్లో మంత్రి జూపల్లి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బీఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

**ఊర్కొండలో..**

ఊర్కొండ, ఏప్రిల్ 11 : మండలంలో రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈద్గాలవద్ద ప్రార్థనలు చేశారు.

**కోడేరులో..**

కోడేరు, ఏప్రిల్ 11: మండలంలోని రంజాన్ ఘనంగా నిర్వహించారు. కో ఆప్షన్ సభ్యుడు ఎండీ అబ్దుల్‌కరీం ఈద్గాల వద్దకు వెళ్లి ముస్లింకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

**అచ్చంపేట నియోజకవర్గంలో..**

అచ్చంపేట నియోజకవర్గంలో అన్ని మండలాల్లో రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. పట్టణంలో గువ్వల ఈద్గాల వద్ద ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

కల్వకుర్తిలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం..

నాగర్‌కర్నూల్‌లో ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

వెల్దండ : లింగారెడ్డిపల్లిలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కశిరెడ్డి

## బాధితులకు గువ్వల పరామర్శ

క్షతగాత్రులను పరామర్శిస్తున్న గువ్వల బాలరాజు

అచ్చంపేటటౌన్, ఏప్రిల్ 11: ఉప్పునుంతల మండలం కంసానిపల్లిలో ట్రాక్టర్ బోల్తాపడి గాయపడ్డ ఉపాధిహామీ కూలీలను గురువారం మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రభుత్వ దవాఖానలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలకు ధైర్యం చెప్పి, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

## సీవోఏ లో సీటు సాధించిన గిరిజన విద్యార్థులు

వెల్దండ, ఏప్రిల్ 11 : మండలంలోని కొట్ర గ్రామానికి చెందిన హన్మంతు అఖిల, పెద్దాపూర్ జీపీ కలిమి రాళ్ల తాండకు చెందిన రాత్లవత్ శ్వేత సీవోఏలో సీటు సాధించారు. నిరుపేద కుటుంబానికి చెందిన వీరు కష్టపడి చదివి ప్రభుత్వ కళాశాలకు ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. శ్వేత మండల కేంద్రం గురుకుల బాలిక పాఠశాలలో పదో తరగతి చదవగా, అఖిల కొట్ర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివింది.

శ్వేత

## టెట్ ఫీజు వెంటనే తగ్గించాలి

నాగర్‌కర్నూల్‌టౌన్, ఏప్రిల్ 11 : దివ్యాంగులకు టెట్ ఫీజు తగ్గించాలని ఎన్‌పీఆర్డీ వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గౌతమ్ గురువారం ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో పేపర్ -1, పేపర్ -2కు దరఖాస్తు చేస్తే ఫీజులో దివ్యాంగులకు రాయితీ కల్పించారన్నారు. ఇప్పుడు ఒక్కో పేపర్‌కు రూ.1000 చెల్లించడం దివ్యాంగులకు భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగులకు టెట్ ఫీజు పూర్తిగా రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

FINANCIAL SERVICES
★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311979_All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

# వ్యాయామంతో ఆరోగ్యం

- మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్ రూరల్, ఏప్రిల్ 11: నిత్యం వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్యమైన జీవితం గడపవచ్చని ఎక్సైజ్‌శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం ఉదయం ఆయన కొల్లాపూర్ పట్టణంలోని మినీ స్టేడియంలో వాకర్స్‌ను కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన వాకర్స్‌తో కలిసి స్టేడియంలో తిరుగుతూ పట్టణంలోని సమస్యలపై ఆరా తీశారు. ఆయన వెంట స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

**విజేతలకు బహుమతుల అందజేత**

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 11: మండలంలోని వెన్నచర్లలో ఉగాది సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో విజేతలకు గురువారం ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానిస్తాయన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యతోపాటు క్రీడల్లో నైపుణ్యత సాధించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, ఎంపీటీసీ రవికుమార్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీల అమలులో విఫలం

- ఎంపీ పోతుగంటి రాములు

చారకొండ, ఏప్రిల్ 11 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. గురువారం మండలంలోని సిరుసనగండ్లలో నాగర్‌కర్నూల్ బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ గెలిపించాలని బీసీ జాతీయ మాజీ కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారితో కలిసి రోడ్‌షో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యం కాని హామీలను గుప్పించి, మాయమాటలు చెప్పి అధికారంలోకి మూడు నెలలు పూర్తి అయిన ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు మంగ్యానాయక్, వెంకటయ్యగౌడ్, రవి నాయక్, దుర్గాప్రసాద్ ఇతర కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీ రాములు

# అధ్వానంగా ప్రధాన రహదారి

**చారగొండలో నిత్యం ప్రమాదాలు**

చారకొండ వద్ద అధ్వానంగా మారిన ప్రధాన రహదారి

చారకొండ, ఏప్రిల్ 11 : కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా మండలంలోని చారకొండ నుంచి మర్రిపల్లి వరకు బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారు. దీంతో మండల కేంద్రం నుంచి మర్రిపల్లి వరకు మూడు కిలోమీటర్లు పూర్తిగా గుంతలమయంగా అడుగుకో గుంత ఏర్పడింది. రాత్రి సమయంలో ద్విచక్ర వాహనదారులు గుంతలో పడి నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని ఎన్నో సార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. అధికారులు తాత్కాలికంగా మట్టిపోసి చేతులు దులుపుకుంటున్నారు. ప్రధాన రహదారిపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉండడంతో దుమ్ము లేవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ఎమ్మెల్యే స్పందించి ప్రమాదాలు నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రోడ్డుప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 11 : పట్టణ సమీపంలోని జడ్చర్ల-కల్వకుర్తి ప్రధాన రహదారిపై గురువారం ప్రమాదవశాత్తు బైక్‌పైనుంచి కిందపడి వ్యక్తికి గాయాలైన ఘటన చోటు చేసుకున్నది. స్థానికుల కథనం మేరకు.. ఊర్కొండ మండలానికి చెందిన గూడ్‌సాబ్ మరో బైక్‌ను ఓవర్‌టేక్ చేసి ప్రమాదవశాత్తు బైక్‌పై నుంచి కిందపడిపోయాడు. అతడిని కల్వకుర్తి ప్రభుత్వ దవాఖాన నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు.

మృతి చెందిన రాజలు (ఫైల్ )

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

లింగాల, ఏప్రిల్ 11: మండలంలోని అంబట్‌పల్లి శివారులో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకున్నది. గ్రామస్తుల కథనం ప్రకారం మండలంలోని అంబట్‌పల్లి గ్రామానికి చెందిన రాజలు (50) ద్విచక్ర వాహనంపై పెద్దకొత్తపల్లి మండలం యాపట్ల గ్రామానికి వెళ్లి తిరుగి వస్తుండగా గ్రామ సమీపంలోని వాగుపై నిర్మించిన బిడ్జి వద్ద వాహనం అదుపు తప్పి కిందపడడంతో తీవ్రగాయాలై అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య వనజా,ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నాడు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

## ఆసియన్ ఫామ్ సీవెట్ క్యాట్ మృతి

మృతిచెందిన సీవెట్ క్యాట్

బిజినేపల్లి, ఏప్రిల్ 11 : నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం మిట్యతండా గ్రామపంచాయతీ పరిధిలోని భీముని తండా సమీపంలో ఉన్న గంగారం ఫారెస్ట్‌లో ఆసియన్ ఫామ్ సీవెట్ క్యాట్ గాయపడింది. గమనించిన తండా వాసులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో సెక్షన్ అధికారి చంటి, బీట్ ఆఫీసర్ మోహన్ గాయపడిన పిల్లికి పశువైద్యాధికారులతో వైద్య పరీక్షలు చేయించగా.. కాసేపటికి మృతి చెందింది. అనంతరం మృతదేహాన్ని ఖననం చేసినట్లు అధికారులు తెలిపారు. అడవిలో నుంచి నీటి కోసం వచ్చిన ఈ క్యాట్‌ను గుర్తుతెలియని జంతువులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచి ఉండొచ్చని పేర్కొన్నారు. గంగారం ఫారెస్ట్‌లో ఈ క్యాట్లు పాములు, పండ్లు, బల్లులు, పురుగులు వంటి వాటిని ఆహారంగా తీసుకుంటూ జీవిస్తాయన్నారు. ఇది సుమారు 15 నుంచి 20 సంవత్సరాలకు బతుకుతాయన్నారు. ఈ ప్రాంతంలో చాలా అరుదుగా కనిపిస్తుంటాయన్నారు.

## ఎక్సైజ్ అధికారుల దాడులు

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 11: మండలంలోని కల్వకోల్ గ్రామంలో గురువారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శివారులో టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై సారా తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి 10 లీటర్ల సారా ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ నాగిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో బెల్టుషాపుల్లో మద్యం విక్రయించరాదని, సారా తయారు చేసినా, విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బైక్‌పైనుంచి కిందపడి వ్యక్తి మృతి

తిమ్మాజిపేట, ఏప్రిల్ 11 : మండలంలోని ఆవంచ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి బైక్‌పై నుంచి పడి మృతి చెందినట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు. ఎస్సై కథనం మేరకు గ్రామానికి చెందిన ఎలికటి శ్రీను(36) బుధవారం ఉదయం చెరువు వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా బైక్ అదుపుతప్పి కింద పడటంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే జడ్చర్ల, అటు నుంచి మహబూబ్‌నగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఉమ్మాపూర్‌లో లోపించిన పారిశుధ్యం


ట్యాంకు వద్ద నీరు లీకై లోపించిన పారిశుధ్యం

వంగూరు, ఏప్రిల్ 11 : తీవ్రమైన ఎండల నేపథ్యంలో ఓ పక్క తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే మరోపక్క మండలంలోని ఉమ్మాపూర్‌లో తాగునీరు వృథాగా పోతున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. ట్యాంకు నుంచి నీరు విడుదల చేసే ప్రదేశంలో నీరు లీకై మురికి గుంటను తలపిస్తున్నది. ట్యాంకు వద్ద మంచి నీరు విడుదల చేసే ప్రదేశంలో నీరు నిల్వ ఉండి పారిశుధ్యం పూర్తిగా లోపించింది. దీంతో మురికి నీరు తిరిగి ఇళ్లల్లోకి నల్లాల ద్వారా వెళ్లే ప్రమాదం లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి లీకులకు వెంటనే మరమ్మతులు చేసి పారిశుధ్య చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.